మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 22-07-2025 | సంపుటి : 14 | సంచిక :46 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 22-07-2025 | Volume :14 | Issue:46 | Pages:8 | Cost : 3 |



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న **నమస్తే హైదరాబాద్** తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

**Ph: 9912580066**


## మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్‌పై మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు



ఖమ్మం జిల్లా: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఖమ్మం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ముఖ్యమంత్రితో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ఉన్నతాధికారులతో చర్చించారు. ఇవాళ(సోమవారం) ఖమ్మం కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై జిల్లా అధికార యంత్రాంగంతో సమావేశం నిర్వహించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్‌తో పాటు ఖమ్మం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష జరిపారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ట్రయిల్ రన్‌ని ఈనెల 24వ తేదీన నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రఘునాథపాలెం మండలంలోని చెరువులన్నిటిని నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద సబ్‌స్టేషన్ నిర్మాణం కోసం ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డితో మాట్లాడి తక్షణమే టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాలని దిశా నిర్దేశం చేశారు.

ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కోడుమూరు గ్రామం వద్ద ఉన్న హై టెన్షన్ లైన్‌ను తక్షణమే మార్చేలా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో డైరెక్టర్ లతా వినోదకు సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.నేషనల్ హైవే, ట్రాన్స్ కో అధికారుల సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోడుమూరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ నుంచి వెలుగుమట్ల అర్బన్ పార్క్ వరకు పైప్‌లైన్లు వేసి పార్క్ అసరాలకు నీరు అందించాలని ఇరిగేషన్, డీఎఫ్ఓ సమన్వయంతో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగర సుందరీకరణ కోసం అవసరం ఉన్న చోట రహదారుల విస్తరణ చేపట్టాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌తో పాటు రహదారుల విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారికి ఇళ్లస్థలంతో పాటు ఇంటిని కూడా నిర్మించి ఇవ్వాలని సూచించారు. పేదలు ఎవరూ నష్టపోకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందజేయాలని జిల్లా కలెక్టర్, అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

### కొత్త రేషన్‌కార్డుల పంపిణీపై

# సీఎం రేవంత్ కీలక ఆదేశాలు





జూన్ నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో 21 శాతం తక్కువ వర్షపాతం నమోదైనప్పటికీ, గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని సీఎం తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్‌లో ప్రత్యేక బృందాలు

హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా 150 బృందాలను ఏర్పాటు చేసినట్టు సీఎం వెల్లడించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ సమన్వయంతో టీంలను ముందుగానే వంపిస్తున్నట్టు తెలిపారు. పోలీస్ కమిషనరేట్లకు చెందిన ఉన్నతాధికారులు భద్రతా ఏర్పాట్లపై ప్రత్యక్షంగా గ్రౌండ్‌లో ఉండాలని స్పష్టం చేశారు.

గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ముందస్తు చర్యలు

పిడుగుపాటుతో జరిగే నష్టాలను నమోదు చేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పీహెచ్‌సీలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ కోసం వెటర్నరీ విభాగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

క్షేత్రస్థాయి పర్యటనలు తప్పనిసరి

కలెక్టర్లు ఖచ్చితంగా రోజూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, ఆకస్మిక తనిఖీలు చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. “అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు” అని హెచ్చరించారు. కలెక్టర్ల కార్యాచరణపై ప్రతిరోజూ ప్రభుత్వానికి పూర్తి రిపోర్టు అందించాలన్న ఆదేశాలను సీఎస్‌కు జారీ చేశారు.

వరి ధాన్యం, నీటి మేనేజ్మెంట్‌పై దృష్టి- వర్షాలను దృష్టిలో ఉంచుకుని సాగునీటి యాజమాన్యం (వాటర్ మేనేజ్మెంట్) పై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. “ఈ ఖరీఫ్ లో 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేసి దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచాం,” అని సీఎం తెలిపారు.

ఎరువుల స్టాక్‌పై స్పష్టత %-% కఠిన చర్యల హెచ్చరిక

ఎరువుల కొరతపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించిన సీఎం, ప్రతి ఎరువుల షాప్ వద్ద స్టాక్ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ఆదేశించారు. స్టాక్ వివరాలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైనంత యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. యూరియాను ఇతర వ్యాపార అవసరాలకు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. రైతుల కోసం ప్రత్యేక ఫిర్యాదు డెస్క్ ఏర్పాటు చేయాలని సూచించారు.

రేషన్ కార్డులపై కీలక ఆదేశాలు- రాష్ట్రంలో ఇప్పటివరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయని సీఎం తెలిపారు. గతంలో రేషన్ షాపులపై ప్రజల ఆసక్తి తక్కువగా ఉండేదని, ఇప్పుడు సన్న బియ్యం వల్ల రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందని వివరించారు. రేషన్ కార్డు, రేషన్ షాపుల విలువ పెరిగిందని తెలిపారు.

రేషన్ కార్డుల పంపిణీ %-% కలెక్టర్ల సమన్వయం కీలకం

ఈ నెల 25 నుంచి వచ్చే నెల 10 వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యులు, జిల్లా ఇంచార్జి మంత్రులు తప్పకుండా పాల్గొనాలని ఆదేశించారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు సమన్వయం చేయాలని సూచించారు.

## స్థానిక ఎన్నికలపై హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు



సిద్దిపేట: స్థానిక ఎన్నికల్లో (%వాశీఝ్రీ జుశ్రీవష్ఱశీఅం%) గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు (%ఝుతీఅంష్ట్ర ఝుశీ%) ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. ఇవాళ(సోమవారం) ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళ్లు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు మాజీమంత్రి హరీష్‌రావు. 20 నెలల కాంగ్రెస్ పరిపాలనలో తెలంగాణ పరిస్థితి ఏవిధంగా ఉందో ప్రజలకు తెలియజెప్పాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పుకొచ్చారు. ఊర్లలో చెత్త ఎత్తే పరిస్థితి

2 లో

## సభలో నన్ను మాట్లాడనీయడం లేదు




న్యూఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజే లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ (%=ఖష్ట్రబశ్రీ +ఖఅనష్ట్రఱ%) అధికార పక్షంపై విమర్శలు గుప్పించారు. సభలో విపక్షాలు ప్రస్తావించదలచిన అంశాలపై తనను మాట్లాడేందుకు అనుమతించడం లేదని విమర్శించారు రాహుల్ గాంధీ. కేంద్రమంత్రులను మాట్లాడేందుకు అనుమతిస్తూ విపక్షనేతగా ఉన్న తనను అనుమతించకపోవడం ఏంటని ప్రశ్నించారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రస్తావించేందుకు పహల్గాం ఉగ్రదాడి, బిహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సహా 8 అంశాలను విపక్ష పార్టీలు గుర్తించాయి. తమ డిమాండ్లపై విపక్ష పార్టీలు లోక్‌సభలో నినాదాలు చేయడంతో తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకూ, ఆ తర్వాత 2 గంటల వరకూ సభ వాయిదా పడింది.ప్రశ్న ఏంటంటే- సభలో రక్షణ మంత్రిని మాట్లాడేందుకు అనుమతించారు. కానీ విపక్ష నాయకుడిగా ఉన్న నాతో సహా ప్రతిపక్ష సభ్యులను అనుమతించలేదు. ఇదో కొత్త తరహా విధానం. ప్రభుత్వం వైపు ఉన్న వాళ్లను మాట్లాడేందుకు అనుమతించినప్పుడు మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వడమే సంప్రదాయం’ అని రాహుల్ పేర్కొన్నారు.

ఆపరేషన్ సింధూర్‌పై చర్చించేందుకు సిద్ధమేనని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు చెప్పడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ప్రస్తావిస్తూ.. వాళ్ల

2 లో

## రాజీనామా

దేశానికి అతి ప్రాధాన్యత కలిగిన రాజ్యాంగ పదవులలో ఒకటైన ఉపరాష్ట్రపతి హోదాలో ఉన్న జగదీప్ ధన్‌ఖడ్ అర్ధాంతరంగా రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. తన రాజీనామా లేఖను ఇప్పటికే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపారు. ఆయన రాజీనామా అధికారిక ఆమోదం వచ్చిన తర్వాత కొత్త ఉపరాష్ట్రపతి కోసం రాజ్యాంగ ప్రక్రియ ప్రారంభం కానుంది.సోమవారం జరిగిన రాజ్యసభ సమావేశాల్లో జగదీప్ ధన్‌ఖడ్ సాయంత్రం వరకు సభలోనే ఉన్నారు. హఠాత్తుగా ఆయన

2 లో



## బెట్టింగ్ యాప్ కేసులో సినీ సెలబ్రిటీలకు బిగ్ షాక్



హైదరాబాద్: బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు ముమ్మరంగా విచారణ చేస్తున్నారు. బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రిటీలకు ఇవాళ(సోమవారం) నోటీసులు జారీ చేశారు ఈడీ అధికారులు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం

2 లో

## స్థానిక ఎన్నికలపై హరీష్‌రావు కీలక వ్యాఖ్యలు

కనపడటం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని.. కానీ 12 వేల ఉద్యోగాలు ఇచ్చి మోసం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో లక్ష అరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని ఉద్ఘాటించారు. నిరుద్యోగులు ఎక్కడ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారోనని వందలాది మంది పోలీసులతో తిరుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 4 వేల పెన్షన్‌లు ఇస్తామని చెప్పి.. 2 లక్షల పెన్షన్ లు తీసేశారని ఫైర్ అయ్యారు. రేవంత్ ప్రభుత్వంలో కొత్త పెన్షన్ ఒక్కటి కూడా ఇవ్వలేదని... ఇరవై నెలల్లో రెండు నెలల పెన్షన్‌లు ఎగ్గొట్టారని హరీష్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సభలో నన్ను మాట్లాడనీయడం లేదు

చర్చించడానికి సిద్ధంగా ఉన్నప్పుడు విపక్ష నేతను కూడా మాట్లాడనీయాలని, ఆయన మాట్లాడేందుకు లేచినప్పుడు అనుతించాల్సి ఉంటుందని అన్నారు.
దీనికి ముందు సభలో విపక్ష సభ్యుల ఆందోళన మధ్య రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. ఏ అంశంపై అయినా చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కిరణ్ రిజిజు మరింత వివరణ ఇస్తూ, మధ్యాహ్నం 2.30 గంటలకు బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం ఉందని, ప్రభుత్వం చర్చించడానికి సిద్ధంగా ఉంటే వాళ్లు (విపక్ష ఎంపీలు) సభలో నిరసన తెలుపుతున్నారని, సమావేశాల తొలిరోజే ఇలా చేయడం సరికాదని అన్నారు.

## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

ఈ నిర్ణయం తీసుకోవడం రాజకీయంగా కలకలం సృష్టిస్తోంది.వృత్తిపరంగా న్యాయవాదిగా, తర్వాత రాజకీయాల్లో కీలకస్థానాలకు ఎదిగిన ధన్‌ఖడ్ గతంలో పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా, అనంతరం 2022లో ఉపరాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అయితే పదవీ కాలం ముగిసే ముందే రాజీనామా చేయడం ఆశ్చర్యకర పరిణామంగా మారింది.

## బెట్టింగ్ యాప్ కేసులో సినీ సెలబ్రిటీలకు బిగ్ షాక్

తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులు పంపించారు ఈడీ అధికారులు. జులై 23న దగ్గుబాటి రానా, జులై 30న ప్రకాష్ రాజ్, ఆగస్టు 6న విజయ్ దేవరకొండ, ఆగస్టు 13న మంచు లక్ష్మీప్రసన్నను విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్నని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రిటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు ఈడీ అధికారులు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు నమోదు చేశారు. సినీ సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## కేటీఆర్ కి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర నాయకులు బన్నాల



**ఉప్పల్, జూలై 21 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి, సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కేటీఆర్ ని సోమవారం నంది నగర్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి శాలువాతో సత్కరించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ ,బాణాల నారాయణరెడ్డి, బాలకృష్ణ గౌడ్ ,జిల్లాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుదిబండి వెంకటరెడ్డి మృతి

నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి-అద్దంకి రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ప్రభుత్వోద్యోగి, జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుదిబండి వెంకటరెడ్డి (84) మృతిచెందారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవీఆర్ ఆరాధన సంస్థను స్థాపించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరుకు వెళ్లిన ఆయన ఆదివారం రాత్రి ఓ ప్రైవేటు బస్సులో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.సోమవారం తెల్లవారుజామున నార్కట్‌పల్లి శివారులోని ఓ దాబా ఎదుట ఆగి ఉన్న బస్సును నల్లగొండ నుంచి నార్కట్‌పల్లి వైపునకు వస్తున్న డీసీఎం వ్యాను అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న వెంకట్‌రెడ్డి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందారు. బస్సులో ఉన్న మరికొంత మందికి స్వల్ప గాయాలయ్యాయి. వెంకటరెడ్డికి భార్య, ముగ్గురు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. వెంకట్‌రెడ్డి మృతి పట్ల ప్రభుత్వ మాజీ సలహాదారు డా. కె.వి.రమణాచారి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా.మామిడి హరికృష్ణ సహా పలువురు ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 21 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్, రాంరెడ్డి నగర్ లో బోనాల పండుగ సందర్భంగా సోమవారం పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారు ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారిని కొలిస్తే అన్ని శుభాలే జరుగుతాయని పేర్కొన్నారు. ప్రత్యేక పూజలకు హాజరైన ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బి ఆర్ ఎస్, బిజెపి పార్టీ లకు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ బి నగర్ ఆర్టీసీ కాలనీలో ఘనంగా తొట్టెల ఊరేగింపు

### - హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో





**హైదరాబాద్, జూలై 21 ( నమస్తే హైదరాబాద్ ):**
ఎల్బీనగర్ ఆర్టీసీ కాలనీలో హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో అమ్మ వారి తొట్టెల ఊరేగింపును అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. పోతరాజులు తమ విన్యాసాలతో అలరించారు.బ్యాండ్ మేళంతో యువకులు తీన్మార్ స్టెప్పులతో, బాణాసంచా కాలుస్తూ ఊరేగింపు కొనసాగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కాలనీవాసులు యువకులు తొట్టెల ఊరేగింపు లో పాల్గొన్నారు. కన్నుల పండుగ కొనసాగిన తొట్టెల ఊరేగింపు చూడముచ్చటగా కొనసాగింది. హిందూ వాహిని టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొట్టెల ఊరేగింపు లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు గోడ పత్రిక ని ఆవిష్కరించిన కళాశాల విద్య సంయుక్త సంచాలకులు ఆచార్య పి.బాల భాస్కర్



**ఉప్పల్, జూలై 21 ( నమస్తే హైదరాబాద్ ):**మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా తేదీ 22వ తేదీ మంగళవారం తెలంగాణా సాహిత్య అకాడమీ సౌజన్యంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్, తెలుగు శాఖ ఆధ్వర్యంలో "అక్షర శరథి దాశరథి – దాశరథి సాహిత్య సమాలోచన" అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం జాతీయ సదస్సుకు సంబంధించిన గోడపత్రికను కళాశాల విద్యా సంయుక్త సంచాలకులు ఆచార్య పి బాల భాస్కర్ ఆవిష్కరించారు.
సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి , గౌరవ అతిథిగా కళాశాల విద్య సంయుక్త సంచాలకులు, డా.పి.బాలభాస్కర్ , విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు, డా.పిల్లలమర్రి రాములు , ఆత్మీయ అతిథిగా దాశరథి యాదిలో పుస్తక రచయిత, కవి , పరిశోధకులు డా.ఎం. వెంకటేశ్వర్లు( అడిషనల్ కలెక్టర్ రిటైర్డ్) తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా .వి.జయప్రకాష్ పాల్గొంటున్నట్లు తెలిపారు.ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమర్శకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, ఆచార్య చింతకింది కాశీం, డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని
పాల్గొననున్నారు. అక్షర శరథి దాశరథి పేరున జరుగుతున్న దాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్ రఘు, హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత , ప్రభుత్వ సిటీ కళాశాల, నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు వ్యవహరించనున్నారు. పత్రసమర్పణ చేయుచున్న ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం, (తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు), డా.వి.శంకరయ్య (తెలంగాణా రచయితల సంఘం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), డా.తిరునగరి శరత్చంద్ర (కవి, దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు, నిజాం కళాశాల), డా.అవుసుల భానుప్రకాష్ (అవధాని, పద్యసారస్వత పీఠం అధ్యక్షులు), రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు, కవులు, రచయితలు, పరిశోధక విద్యార్థులు, సాహిత్య అభిమానులు ఉన్నారు.
ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ పాల్గొని అక్షర శరధి దాశరథికి శతజయంతి నివాళులు అందించాలని సదస్సు సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ కోరారు.

## ఫిర్యాదు చేసిన 10 గంటల లోపే స్పందించిన కరెంట్ అధికారులు

**ధర్మసాగర్ జులై 21 (నమస్తే హైదరాబాద్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూర్ గ్రామంలో 8 వ వార్డు ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దేవునూరు గ్రామ లైన్మెన్ మహేందర్ కి ఫిర్యాదు చేసిన పది గంటలలోపే సంబంధిత కరెంట్ ఏఈ జ్యోతి మై నాథ్ కి చెప్పడం జరిగింది ఏ ఈ సానుకూలంగా స్పందించి వెంటనే 15 కెవి ఏ ఉన్న పాత ట్రాన్స్ఫార్మర్ ఉండగా ,25 %ెవాూ% ట్రాన్స్ఫార్మర్ తీసుకొచ్చి వేయడం జరిగింది అనంతరం గ్రామ ప్రజలు వార్డు ప్రజలు ఏఈ జ్యోతిర్ మై నాద్ మరియు లైన్మెన్ మహేందర్ హెల్పర్ సాంబమూర్తి కి ధన్యవాదాలు తెలియజేశారు గ్రామ పరిధిలో ఉన్న ఎలాంటి కరెంటు సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని లైన్మెన్ మహేందర్ అన్నారు.





# మూడు నెలలుగా మంచినీరు వృధా పోతున్న పట్టించుకోని జలమండలి అధికారులు

## - మరమ్మత్తులు చేయాలని న్యూ హేమ నగర్ అసోసియేషన్ ప్రతినిధుల విజ్ఞప్తి





**హైదరాబాద్, జూలై 21 ( నమస్తే హైదరాబాద్ ):**మంచినీరు సరిగ్గా రాక ప్రజలు అల్లాడిపోతుంటే జలమండలి అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత మూడు నెలలుగా మంచినీరు రోడ్డు పాలవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. బోడుప్పల్ న్యూ హేమానగర్ కాలనీ పార్క్ ముందు గల మెయిన్ వాల్ జంక్షన్ నుండి దాదాపు మూడునెలల నుండి త్రాగు నీరు వృధాగా పోతున్నదని కాలనీ అధ్యక్షులు కటకం రాజేష్ జలమండలి మేనేజర్ మమతకు ఫిర్యాదు చేసిన స్పందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జలమండలి మేనేజర్ మమతా కు మే నెల 28వ తేదీ, జూన్ 9, 30వ తేదీ లలో తిరిగి సోమవారం మెసేజ్ లు పెట్టిన అందించకపోవడం పట్ల కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీరు లీకేజీల పట్ల జలమండలి ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొంటున్నప్పటికిని బోడుప్పల్ లో జలమండలి అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. జలమండలి అధికారులు ఇప్పటికైనా చొరవ తీసుకొని మంచినీటి లీకేజీని అరికట్టి నీరు వృధా పోకుండా చూడాలని కాలనీ సభ్యులు చంద్రమౌళి యోగ,డాక్టర్ రాజు.గిరీ వీరన్న చారి.మోహన్ రావు రమా రాజిరెడ్డి. అప్పారావు. కనక లక్ష్మీ. రత్నయ్య శ్రీనివాస రెడి. సమ్మిరెడ్డి. రఘురామ్. నాగ రాజు తదితరులు జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**కాజీపేట జులై 21 నమస్తే హైదరాబాద్** తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర మహాసభను సిద్దిపేటలో నిర్వహిస్తుండగా అట్టి మహాసభను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రమ శక్తి అవార్డు గ్రహీత, శ్రామిక రత్న బస్కే దశరథం అన్నారు, కాజీపేట మండలం 44, 45 డివిజన్ పరిధిలోని కడిపికొండ గ్రామం నందు రాష్ట్ర మహాసభల వాల్పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా దశరథం హాజరై ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రమనా ఆధ్వర్యంలో జులై 28న సిద్దిపేటలో రాష్ట్ర మహాసభ నిర్వహించడం జరిగిందన్నారు, 14 రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభలు విజయవంతం చేయాలని మన హక్కుల సాధన కొరకు అందరూ కలిసికట్టుగా వచ్చి మన కోరికలను కార్మిక శాఖ మినిస్టర్ గ దృష్టికి రాష్ట్ర అధ్యక్షులు దరిపెల్లి చంద్రం ద్వారా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని, గత ప్రభుత్వం చేసిన తప్పులను ఇప్పుడున్న కాంగ్రెస్ గవర్నమెంట్ సరిచేసి కార్మికుల కోరికలను నెరవేర్చే విధంగా కార్మికులకు రావలసిన బెనిఫిట్స్ సకాలంలో అందించే రీతిలో ప్రభుత్వము చర్య తీసుకోవాలని నిర్వహిస్తున్న మహాసభలను జయప్రదం చేయాలి అన్నారు, ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి బాబు, మారబోయిన రాములు,




భద్రయ్య, బస్కే నాగరాజు, బాస్కె మధు, కొడవటి సమ్మయ్య, రాజు కార్మికులు పాల్గొన్నారు..

# హాఫీజ్ పెట్ లో ఘనంగా అమ్మవారి పలహారబండి ఊరేగింపు....



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** బోనాల ఉత్సవాలలో భాగంగా హాఫీజ్పెట్ లో సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి కార్యక్రమంలో కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, అన్ని మతాల వారు అంగరంగా వైభవంగ పండుగల జరుపుకునేల కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బలగం ఫెమ్ సంజయ్, యాదగిరి గౌడ్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు,శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, ఖాజా , కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్...





**నమస్తే హైదరాబాద్ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 66వ డివిజన్ పరిధిలోని ఎర్రగట్టుగుట్ట సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ నీ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు యువజన కాంగ్రెస్ వరంగల్ అర్బన్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్...తొలుత ఎమ్మెల్యే నాగరాజుకు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ కు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు... అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మెగా మల్టీ సోలార్ స్పోర్ట్స్ బ్రాంచ్ యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు... అదే విధంగా యాజమాన్యం వారు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్ గార్లను శాలువాతో సత్కరించారు... ఈ సంధ్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో విధ్యుత్ వినియోగం తగ్గి సోలార్ వినియోగం అధికంగా పెరుగుతుందని ప్రతీ ఇంటిపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే రోజులు వస్తాయని ప్రభుత్వాలు కూడా సబ్సిడీ అందించి వినియోగదారులను ప్రోత్సహిస్తున్నందున ఇలాంటి అవకాశాలను రైతులు కూడా వినియోగించుకోవాలని అన్నారు యాజమాన్యం వినియోగదారులకు మెరుగైన సేవలను అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారిపై గుంతలు

### ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు

### పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 21)** నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారిపై లక్ష్మాపురం ఎక్స్ రోడ్డు శాంతినగర్ మధ్యలో ఫణిగిరి క్రాస్ రోడ్డు వద్ద రోడ్డు కుంగిపోయి పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. హెవీ వెహికల్స్ వెళ్లడంతో రోడ్డు తీవ్రంగా గుంతల మయమైందని అధికారులు ఎవరు పట్టించుకోవట్లేరని ప్రయాణికులు వాపోతున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు ఆటోలు లారీలు బస్సులు నడుస్తాయి.రహదారిపై సగభాగం వరకు ఏర్పడిన గుంతలతో ద్విచక్ర వాహనదారులు గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. నాగారం తుంగతుర్తి ప్రధాన రహదారి నుండి ఫణిగిరి చెన్నాపురం వైపు వెళ్లే మూలమలుపు రోడ్డు ప్రమాదకరంగా మారిందని,ఆర్ అండ్ బి అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చి రోడ్డును మరమ్మత్త చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తుల్జా భవాని అమ్మవారి బోనాలు



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ఆషాడం సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ లోని తారానగర్ శ్రీశ్రీశ్రీ తుల్జా భవాని అమ్మవారి ఆలయం నుంచి ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యుడు ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల శిగాలు, యువకుల నృత్యాలతో ఉత్సాహంగా ఊరేగింపు సాగింది.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మాజీ ఎంపిటిసి రొండి రాజు యాదవ్




**నమస్తే హైదరాబాద్/ ధర్మసాగర్ :** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన హనుమకొండ నాగరాజు తల్లి హనుమకొండ శాంతమ్మ అలియాస్ కూరగాయల శాంతమ్మ అనారోగ్యంతో ఆదివారం మరణించగా విషయం తెలుసుకున్న మాజీ ఎంపిటిసి రొండి రాజు వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇసంపల్లి జాను గజ్జల సుమన్ హనుమకొండ ప్రసాద్ గంగారపు రమేష్ చిలక భీమయ్య ఇజ్రాయేలు సామేలు వెంకటేశం పవన్ సంపత్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలుషితాహారం తిని 11 మంది బాలికలకు అస్వస్థత

కలుషిత ఆహారం తిని 11 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సంగారెడ్డిలోని నాగల్‌గిద్ద మండలం మోర్గి మోడల్ స్కూల్‌లో జరిగింది. హాస్టల్‌లో ఉంటున్న దాదాపు 68 మంది బాలికలు ఆదివారం రాత్రి భోజనం చేశారు. అనంతరం వీరిలో కొంతమందికి కడుపునొప్పి వస్తుందంటూ.. వాంతులు చేసుకున్నారు. దీంతో రాత్రి 10 గంటల ప్రాంతంలో వారిని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించడంతో ఉదయం వరకు కోలుకున్నారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, ఆర్డీవో అశోకచక్రవర్తి ఆస్పత్రికి వెళ్లి విద్యార్థినులను పరామర్శించారు. సోమవారం వీరందరిని ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. కాగా, కేసీఆర్ గుర్తులను చెరిపి వేయాలనే కుట్రతోనే.. రేవంత్‌రెడ్డి గురుకులాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు సోమవారం ఎక్స్‌లో పోస్టు చేశారు. 48 గంటల్లోనే వరుసగా మోర్గి, నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి, జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గురుకులం, భద్రాది కొత్తగూడెం జిల్లా గురుకుల కళాశాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటు చేసుకుంటున్నా.. ప్రభుత్వానికి కనిపించడం లేదా అంటూ మండిపడ్డారు.

# పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ:-

"డా. బిఆర్ అంబేద్కర్ గారు సమాజానికి దారి చూపిన మహానాయకులు. ఆయన కలలు కన్న సమాజం%-%సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యం. విద్య, స్వీయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి, అని పేర్కొన్నారు. అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు..

అంబేద్కర్ గారి విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని, సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

# వర్ధన్నపేట మండల మహిళ కాంగ్రెస్ నాయకురాలు తీగల సునీత ను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ అధ్యక్షుడు దిలీప్ రాజ్



**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట మండల పరిధి లోని కట్ర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ మహిళ నాయకురాలు తీగల సునీత గౌడ్ అనారోగ్యంతో హన్మకొండ భీమారం లోని యశస్వి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న సందర్భంగా నేడు ఆమె ను పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి

- ఆశించిన స్థాయిలో వర్షాలు కురవడం లేదు
- వర్షాభావ పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- ఈ నెల 23 న నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్ల ద్వారా నీటి విడుదల.
- నియోజకవర్గంలోని అన్ని రిజర్వాయర్ల నుండి ఆన్ ఆఫ్ పద్ధతిలో సాగు నీరు అందిస్తాం.
- ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిలువలతో పంటలను కాపాడే ప్రయత్నం చేస్తాం.
- ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలకు రైతులు సహకరించాలి. కాలువల ద్వారా వచ్చే నీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.







**నమస్తే హైదరాబాద్ :**

దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లోని రైతుల పంటలను కాపాడే ప్రయత్నం చేస్తామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నారు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగు నీరు అందిందించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. దేవాదుల ద్వారా రిజర్వాయర్లను పూర్తి స్థాయిలో నింపి సాగు నీరు అందించాలంటే మోటార్లు సరిగా నడవక సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉన్న ధర్మసాగర్, ఘనపూర్, మల్లన్న గండి, అశ్వరావుపల్లి రిజర్వాయర్లలో నీటి నిలువలు పెంచే ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. రైతులు నాట్లు వేసేందుకు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గమనించి రైతులకు సాగు నీరు అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో ఉన్న నీటి నిలువలతో రైతులు నాట్లు వేసేందుకు సాగు నీరు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 23న అన్ని రిజర్వాయర్ల నుండి నీటిని విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ధర్మసాగర్ సౌత్ కెనాల్, మల్లన్న గండి మల్లన్న గండి కుడి, ఎడమ కాలువలు, ఘనపూర్ నవాబ్ పేట మెయిన్ కెనాల్, అశ్వారావుపల్లి రైట్ మెయిన్ కెనాల్ ద్వారా నీటిని విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ కాలువల ద్వారా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు సాగు నీరు అందుతుందని అన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లలో నీటి నిలువల కారణంగా నిరంతరాయంగా నీటి విడుదల సాధ్యం కాదని తెలిపారు. రైతులు నాట్లు వేసేందుకు ప్రస్తుతం 10రోజుల పాటు నీటి విడుదల జరుగుతుందని అన్నారు. ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటి విడుదలకు రైతులు సహకరించాలని, కాలువల ద్వారా వచ్చే సాగు నీటిని రైతులు సద్వినియోగం చెసుకోవాలని కోరారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి, బీజేపీ పార్టీకి బిసిలపైన ప్రేమ ఉంటే వెంటనే బిసి బిల్లుకు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు. అది చేతకాక బిసిలపై కపట ప్రేమ చూపిస్తూ ప్రభుత్వాన్ని తప్పు పట్టడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన ఆధారంగా 42శాతం రిజర్వేషన్ బిసిలకు అందించాలని శాసన సభలో ఆమెదించి కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. బిసి రిజర్వేషన్ల పైన రాష్ట్ర ప్రభుత్వం 100శాతం చిత్తశుద్ధితో ఉందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



### పెద్దపల్లి వెంకటరమణ కి ద్విచక్ర వాహనంలో ప్రమాదం జరిగింది అని తెలుసుకొని

# స్థానిక టిడిపి కార్యకర్తలు ఎక్స్ ఎంపీపీ హరినాయక్ . భాస్కర్ రెడ్డి. ద్వారా ఆసుపత్రి ఖర్చుల కొరకు 15 వేలు ఆర్థిక సహాయం అందించడం



**నమస్తే హైదరాబాద్ :** శ్రీ సత్య సాయి జిల్లా కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తనకల్లు మండలం మల్లిరెడ్డిపల్లి పంచాయతీ పెద్దపల్లి గ్రామంలో సందర్శించినప్పుడు వెంకటరమణ అనే వ్యక్తికి ద్విచక్ర వాహనంలో ప్రమాదం జరిగిందని తెలుసుకుని స్థానిక కార్యకర్తలు బి.హరి నాయక్ ఎక్స్ ఎంపీపీ. టి భాస్కర్ రెడ్డి ద్వారా ఆసుపత్రి ఖర్చుల కొరకు 15 వేల ఆర్థిక సాయం అందించడం జరిగింది. వెంకటరమణ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# సంక్షేమం, అభివృద్ధి సాధించటమే కూటమి లక్ష్యం..



**నమస్తే హైదరాబాద్ :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందించడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధి సాధించటం కూటమి ప్రభుత్వ లక్ష్యం అని 279 భూత్ ఇంచార్జ్ నర్సింగ్ సాంబశివరావు , ఓగూరి ఏడుకొండలు అన్నారు. సోమవారం "సుపరిపాలన లో తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను279 పరిధిలో నీ ప్రజలకు నర్సింగ్ సాంబశివరావు ,ఓగూరు నరసింహారావు , ఓగూరు ఏడుకొండలు 6 వార్డు మెంబర్,నరసింగ బాను కిరణ్ ,భయ్యా నారాయణ,చింతకుంట్ల వెంకటేశ్వర్లు మాలపాటి వెంకటేశ్వర్ రెడ్డి,నర్సింగ్ అభిరామ్ వేటగిరి చందు ,కూడాల మనోజ్ తదితరులతో కరపత్రాల ను పంచారు.



# రూ.20 ఇవ్వలేదని దారుణం.. తల్లిని గొడ్డలితో నరికి చంపి.. ఆ రాత్రంతా..

రోజురోజుకు యువత చెడిపోతున్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్, గంజాయి వంటి మాదకద్రవ్యాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. కొందరు అక్రమ రవాణా దారులు మాత్రం పోలీసులు, అధికారుల కళ్లు గప్పి వాటిన గుట్టుగా విక్రయిస్తున్నారు. ఇలా అడ్డదారిలో దొరికే డ్రగ్స్‌ను వాడుతూ వాటికి బానిసలవుతున్న యువత తమ జీవితాలను పాడుచేసుకోవడంతో పాటు ఇతరుల జీవితాలను కూడా ఆగం చేస్తున్నారు. తాజాగా హార్యానా రాష్ట్రంలోని నుహ్ జిల్లాలో ఇలాంటి ఘటనే వెలుగు చూసింది. డ్రగ్స్‌కు బానిసైన ఒక కొడుకు రూ.20 ఇవ్వలేదని కోపంలో గొడ్డలితో తల్లిని అతి కిరాతకంగా నరికి హత్య చేశారు. ఘటనపై కేసు నమెదు చేసుకున్న పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసలు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ సంఘటన శనివారం నుహ్ జిల్లాలో జరిగింది. జైసింగ్‌పూర్ గ్రామానికి చెందిన ముబారక్, రజియా దంపతులకు కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరిద్దరికి ఒక కుమారుడు కూడా ఉన్నాడు. అయితే నాలుగేళ్ల క్రితం రజియా భర్త మరణించాడు. దీంతో రజియా కుమారుడు జింషెడ్ మాదకద్రవ్యాలకు బాలనిసయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం రాత్రి రూ.20 ఇవ్వాలని తల్లి రజియాను అడిగాడు. అందుకు తల్లి రజియా నిరాకరించడంతో ఆగ్రహించిన కుమారుడు జింషెడ్.. ఇంట్లోని ఉన్న గొడ్డలి తీసుకొని తల్లిపై దాడికి పాల్పడ్డాడు. కుమారుడి దాడిలో తీవ్రంగా గాయపడిన రజియా అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. అయితే తన తల్లిని చంపిన తర్వాత, జంషెడ్ రాత్రంతా అదే ఇంట్లో పడుకున్నాడు ఉదయం ఇంట్లో అతన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నిందితుడు జింషెడ్‌ను అదుపులోకి తీసుకున్నారు. తల్లి రజియా మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. ఘటనపై కేసు నమెదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**నమస్తే హైదరాబాద్ :** పొదిలిపట్నంలో పెద్ద మసీదు వద్ద 0 ప్రధాన రహదారి పక్కన సుమారు ఐదు ఆరు దశాబ్దాల కాలం నాటి వేపచెట్టు రాత్రి పడిన భారీ వర్షానికి నాని గాలికి ఒకపక్కగా ఇప్పుడే ఒరిగిపోయింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రతినిత్యం అక్కడ కొందరు తోపుడుబండ్ల వ్యాపారులు తమ బండ్లు పెట్టుకొని వ్యాపారం చేసుకుంటుంటారు. ఈ సంఘటనలో రెండు తోపుడుబండ్లు విరిగిపోయాయి. రోడ్డు పక్కన పడిన ఈ చెట్టును చూసేందుకు స్థానికులు బారులు తీరుతున్నారు...

## ప్రాణదాత పొగాకు బోర్డు ఉద్యోగి వెల్లటూరి శరత్ బాబు శభాష్!

# 100 సార్లు రక్తదానం

**నమస్తే హైదరాబాద్ :** పట్టణ%శీ% లోని మాయాబజార్ కి చెందిన వెల్లటూరి శరత్ బాబు కనిగిరి రోడ్డు లో ఉన్న 26వపొగాకు బోర్డు వేలం కేంద్రంలో ఉద్యోగిగా విధులను నిర్వహిస్తున్నారు., సమాజ శ్రేయస్సును నిరంతరంగా కాంక్షించే వ్యక్తిగా, తన విహిత ధర్మాన్ని నిర్వర్తిస్తూ, ఇప్పటికీ ఆపదలో, అత్యవసర వైద్య చికిత్సలో ఉన్న వ్యక్తులకు 100 సార్లుకు పైగా రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడి ప్రాణదాతగా కీర్తించబడుతున్నారు. సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించినప్పుడే సమాజం ఉన్నతి సాధ్యపడుతుందని ప్రగాఢంగా నమ్మిన శరత్ బాబు 100 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని పలువురు అంటున్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు...





**నమస్తే హైదరాబాద్ :** శ్రీనగర్ గ్రామానికి చెందిన కూసు సావిత్రి అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అన్నారం గ్రామానికి చెందిన ఈరగాని సాంబయ్య గారి సతీమణి ఈరగాని విమల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

పెద్ద తండా కి చెందిన భూక్యా హరిసింగ్ అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

నారాయణ పురం గ్రామానికి చెందిన తోపుచెర్ల ప్రవీణ్ రావు అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

రోళ్ళకల్లు గ్రామానికి చెందిన నాల్లం మూర్తి ఆత్మహత్య చేసుకొని మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు...

వద్దకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ యాకూబ్ వల్లందాసు బందయ్య, గుండెపోటు తో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు....



ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# మంత్రి పొంగులేటిని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు...

### ఎమ్మెల్యే నాగరాజుకు పూలమొక్క అందజేసి స్వాగతం పలికిన మెగా సీ ఎన్ జీ గ్యాస్ కంపెనీ సభ్యులు...

### నూతన ఆదిత్య సీ ఎన్ జీ గ్యాస్ స్టేషన్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు...








**నమస్తే హైదరాబాద్ :** హన్మకొండ మడికొండ హైదరాబాద్ హైవేలో గల ఆదిత్య నూతన సీ ఎన్ జీ గ్యాస్ స్టేషన్ నేడు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణాల మరియు పౌర సంబంధాల శాఖ %ఊ% ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని రిబ్బన్ కట్ చేసి బట్టన్ నొక్కి ప్రారంభించిన కార్యక్రమంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, సహచర ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దొంతి మాధవ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి,తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు...తొలుత మంత్రి పొంగులేటికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు... అనంతరం మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు లు యాజమాన్యానికి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు...

తదనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేయించగా ఎమ్మెల్యే నాగరాజు వారికి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు....

ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ యువత భవిష్యత్తు




**నమస్తే హైదరాబాద్ :** సదస్సు కార్యక్రమంలో యువత భవిష్యత్తు. చెడు వ్యసనాల బారిన పడకుండ యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జాన్ బాబు పెట్టిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తరపున టౌన్ ప్రెసిడెంట్ జీవన సాగర్ టౌన్ మహిళా ప్రెసిడెంట్ కూర్మాల రాధిక పాల్గొని. టౌన్ ప్రెసిడెంట్ జీవన్ సాగర్ మాట్లాడుతూ యువత. దేశానికి వెన్నెముక మారాలి తప్ప వ్యసనాలకు దూరంగా ఉండాలి దేశ భవిష్యత్తు మీ చేతిలో ఉంది అని మాట్లాడారు

### ఆట్లూరి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ రాజ్....





**నమస్తే హైదరాబాద్ :** వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామానికి చెందిన ఆట్లూరి శ్రీ ఫణి విష్ణు, శ్రీ వల్లభ, అశోక్ ల తండ్రిగారైన ఆట్లూరి సుబ్రహ్మణ్యేశ్వర చౌదరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి దశదిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్... అనంతరం అదే గ్రామానికి చెందిన ఎండి రహీం రోడ్డు ప్రమాదంలో గాయపడగా నేడు వారి నివాసానికి వెళ్లి అతడిని పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు....

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# డిగ్రీ నాల్గవ సెమిస్టర్ ఫలితాలు విడుదల చేసిన వి.సి,రిజిస్ట్రార్

**నమస్తే హైదరాబాద్ :**ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం పరిధిలో గల 88 డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికి సంబందించి నాల్గవ సెమిస్టర్ పరీక్షలు వ్రాసిన విద్యార్థుల ఫలితాలను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు తదితరులు సోమవారం లాంచనంగా విడుదల చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 6,606మంది విద్యార్థులు నమోదు కాగా, వారిలో 6,164 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 3,053మంది విద్యార్థులు 49.53 శాతం మేరకు పాసైనట్లు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు విలేకర్లకు తెలియ జేశారు.యూనివర్సిటీ స్థాయిలో, ఆయా కళాశాల స్థాయిలో అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు,సి.ఈ ప్రొఫెసర్ జి. సోమ శేఖర, ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి తదితరులు హృదయ పూర్వకంగా అభినందించారు. ఫలితాల ప్రకటన అనంతరం యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ర్యాంకులు పొందిన విద్యార్థుల వివరాలను ఏ.సి.ఈ డాక్టర్ భారతీ దేవి వెల్లడించ్చారు. వ్యవస్థాపకుడు గుదిబండి వెంకటరెడ్డి (84) మృతిచెందారు. ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేశారు. ఉద్యోగ విరమణ అనంతరం జీవీఆర్ ఆరాధన సంస్థను స్థాపించి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యక్తిగత పనుల నిమిత్తం గుంటూరుకు వెళ్లిన ఆయన ఆదివారం రాత్రి ఓ ప్రైవేటు బస్సులో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు.సోమవారం తెల్లవారుజామున నార్కట్‌పల్లి శివారులోని ఓ దాబా ఎదుట ఆగి ఉన్న బస్సును నల్లగొండ నుంచి నార్కట్‌పల్లి వైపునకు వస్తున్న డీసీఎం వ్యాను అతివేగంగా వచ్చి వెనుక నుంచి ఢీకొట్టింది. ఒంగోలు లోని శ్రీ రామ కృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఈదర స్వాతి వినీలా 9.8 సి.జి.పీ.ఏ తో



మొదటి ర్యాంకును, అదే కళాశాలకు చెందిన కే. ఉత్తర పావన దివ్య చరణి 9.74 సి.జి.పీ.ఏ తో యూనివర్సిటీ రెండో ర్యాంకును కైవసం చేసుకున్నారు.. యూనివర్సిటీ స్థాయిలో మూడో ర్యాంకును 9.71 సి.జి.పీ.ఏతో కనిగిరి లోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలకు చెందిన గొరిగే. శివ లక్ష్మీ పొందారు. ఈ కార్యక్రమం లో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ సి.ఈ ప్రొఫెసర్ సోమ శేఖర, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ ఏ. భారతీ దేవి, పీ.జీ కో ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ ) డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఏ.సి.టీ.ఈ డాక్టర్ ఎన్. సురేష్, పరీక్షల విభాగం పర్యవేక్షకులు సూడా శివరామ్ తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలను నియంత్రించాలి.

**నమస్తే హైదరాబాద్ :** రాజ్యాంగ పదవులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు మాట్లాడే భాష చాలా ఘోరంగా ఉందని, ప్రతిపక్ష,అధికార పక్షాలు తప్పుడు భాషను వాడి ప్రజల ఈసాగింపుకు గురికావద్దని చెప్పారు.

రాజకీయ పార్టీలు ఎన్నికలలో వేల కోట్లు డబ్బులు ఖర్చుపెడుతున్నార నీ., దీంతో అన్ని రాష్ట్రాల్లో అవినీతి పెరిగిపోతుందనీ చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే ఉచితాలను నియంత్రించాలన్నారు.తెలంగాణ లో ఇతర రాష్ట్రాల వ్యక్తులు అన్ని పనులలో ఎక్కువగా ఉన్నారనీ,వ్యవసాయ కూలీలు సైతం భీహార్ లాంటి రాష్ట్రాల నుండి వస్తున్నారనీ పేర్కొన్నారు.పభుత్వం ప్రభుత్వం అందించే పథకాల కోసం ప్రజలు ఎదురుచూసే పరిస్థితి ఉండొద్దన్నారు.ఉచితాలు తగ్గించి, అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. ఎన్నికల సంఘం,సుప్రీం కోర్టు,కేంద్రం అవినీతిపై ద్రుష్టి సారించాలని,ఎన్నికల్లో ఖర్చు చేసే విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మద్రాస్ కు నీళ్లు తీసుకుపోవడానికి ప్రాజెక్ట్ ల అనుసంధానం జరిగిందని,

ఇచ్చంపల్లి నుండి నాగార్జున సాగర్ కు నీళ్లు వస్తే తెలంగాణ కు వేలు జరుగుతుందన్నారుబనకచర్ల ప్రాజెక్ట్ ను తెలంగాణ గట్టిగా వ్యతిరేకిస్తుందని,బనకచర్ల ద్వారా తెలంగాణ కి నష్టం జరుగుతుందని తెలియజేశారు.

## సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు స్వతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు దొడ్డ నారాయణ రావు గారి సంస్మరణ సభలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్ల యాదవ్



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో స్వాతంత్ర సమరయోధుడు కీర్తిశేషులు దొడ్డ నారాయణరావు గారి సంస్మరణ సభలో పాల్గొన్న మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ నారాయణరావు గారితో తనకున్న అనుబంధం గురించి పేదల పక్షాన ఆయన చేసిన పోరాటాల గురించి ప్రసంగించారు. ఎవరైనా నారాయణరావు దగ్గరకు వస్తే ఎంత పని అయినా ప్రోత్సహించి నీకు నేనున్నాను అని చెప్పి పంపేవారు. అదేవిధంగా ఇక్కడ పార్టీలు ప్రధానంగా కాదు ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసే వ్యక్తి కావాలని అన్నారు. అటువంటి మహోన్నతమైనటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం మరియు ప్రజలకే కాదు కుటుంబానికి కూడా చాలా దురదృష్టకరం అని అన్నారు. అదేవిధంగా నారాయణరావు గారు ఆస్తులు, కోట్లు, కాదు లక్షలాదిమంది ఆత్మ అభిమానాన్ని సంపాదించుకున్నాడని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు మరియు ప్రజలు మరియు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఇసుక అక్రమ తవ్వకాల నియంత్రణ బాధ్యత రాష్ట్రాలదే

ఇసుక అక్రమ తవ్వకాల నియంత్రణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ స్పష్టం చేశారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ తవ్వకాలు, పాకాల సరస్సు పరిరక్షణపై లోక్‌సభలో ఎంపీ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. గోదావరి నదీ తీరాల్లోని ఇసుక అక్రమ తవ్వకాలు, నష్టాన్ని సమగ్రంగా బేరీజు వేస్తున్నామని తెలిపారు. నదుల పరిరక్షణ, ఇసుక అక్రమ తవ్వకాల నియంత్రణ తదితర అంశాల్లో రాష్ట్రాలకు కేంద్రం సంపూర్ణ సహకారాన్ని అందిస్తోందని చెప్పారు. తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు (టీజీపీసీబీ) వివరాల ప్రకారం గోదావరి నది ఒడ్డున ఇసుక అక్రమ తవ్వకాల గురించి ఎటువంటి ఫిర్యాదు అందలేదని బదులిచ్చారు. అక్రమ మైనింగ్‌ను అరికట్టేందుకు కేంద్ర గనుల శాఖ మైనింగ్ నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ అటవీ శాఖ నుంచి అందిన సమాచారం మేరకు నేషనల్ మిషన్ ఫర్ ఏ గ్రీన్ ఇండియా కింద వరంగల్ ప్రాంతంలో ఎటువంటి అటవీకరణ ప్రాజెక్టులు చేపట్టలేదన్నారు. జాతీయ నీటి పర్యవేక్షణ కార్యక్రమం కింద ప్రతినెలా పాకాల సరస్సు నుంచి నీటి నమూనాలు సేకరిస్తున్నట్టు తెలిపారు.హైదరాబాద్‌కు డ్రైపోర్టు మంజూరు చేయాలని బీఆర్ఎస్ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కోరారు. రాజ్యసభలో 'బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్-2024'పై ఆయన మాట్లాడారు. ఈ బిల్లుతో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ తదితర నగరాల్లో మధ్య, చిన్న తరహా పరిశ్రమల్లో ఉత్పత్తయిన సరుకులను విదేశీ మార్కెట్లకు తరలించేందుకు మార్గం మరింత సుగమమవుతుందని తెలిపారు. విశాఖపట్నం, చెన్నై పోర్టుల ద్వారా తెలంగాణ సరుకులు త్వరగా ఎగుమతి జరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. హైదరాబాద్ డ్రైపోర్టు, రీజనల్ రింగ్ రోడ్ వంటి వాటిని ఈ బిల్లుతో అనుసంధానించాలని, తద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. దేశవ్యాప్తంగా సైబర్ మోసాలు, డిజిటల్ ఆర్థిక నేరాలు పెరిగిపోతున్నాయని బీజేపీ ఎంపీ కె.లక్ష్మణ్ ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ భద్రతా యంత్రాంగం బలోపేతంపై రాజ్యసభలో ఆయన ప్రసంగించారు. సైబర్ నేరాల కట్టడికి ప్రతిస్పందన వ్యవస్థలను మెరుగుపర్చడం, డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడంతో పాటు ప్రత్యేక సైబర్ నేరాల సెల్‌లను రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

# కళ్లున్న కబోదుల్లా బీఆర్ఎస్ ప్రకటనలు

- నీళ్లు లేకుండానే చరిత్రలో ఏనాడు లేని విధంగా రికార్డు స్థాయి పంటలు పండాచా..?
- బురద జల్లే ప్రయత్నంలో వాస్తవాలను మరిచి ప్రకటనలు
- అవగాహన లేనిది బీఆర్ఎస్ నేతలు, నాయకులకు
- నియోజకవర్గంలో జరుగుతున్న సాగు క్షేత్రస్థాయిలో కి వేళ్లి చూడండి
- నాలుగు గోడల మధ్య ప్రకటనలతో ఫలితం శూన్యం
- బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే రండి పంటల సాగు దగ్గరుండి చూపిస్తాం
- దయాకర్ రావు కుటిల రాజకీయాలు వర్ధన్నపేట లో చెల్లవు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం



**నమస్తే హైదరాబాద్ :** వర్షాకాలం సమయంలో వర్షాలు కాస్త ఆలస్యంగా కురుస్తున్నప్పటికి రైతులు ఏ మాత్రం ధ్కైర్యం కోల్పోకుండా ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పంటల సాగులో జాప్యం లేకుండా ముందుకు వెళుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులకు ఏం చేయాలో పాలుపోక కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రకటనలు చేయడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు. గత పాలనలో కేవలం కాళేశ్వరం పేర లక్ష కోట్ల అవినీతికి పాల్పడి రైతులను , రాష్ట్ర ప్రజలను అప్పుల ఊబిలో పడేసి ప్రపంచ చరిత్రలో ఏనాడు లేని విధంగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నేతలు రైతులపై ప్రేమ ఒలకబోయడం కేవలం ఎన్నికల్లో తమపై సానుభూతి కోసమేనని ప్రజలు గుర్తింస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అక్రమాలను సహించలేకనే రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం తేచ్చుకున్న తర్వాత చరిత్రలో ఏనాడు లేని విధంగా పంటలను పండిచిన చరిత్ర మండల , నియోజకవర్గ ప్రజలకు ఉందనే విషయాన్ని బీఆర్ఎస్ నేతలు గుర్తుంకోవాలని సూచించారు. అంత గొప్ప ఇంత గొప్ప అని చేప్పిన కాళేశ్వరం కూలేశ్వరం అయినప్పటికి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పంటలకు అవసరమైన నీటిని కాంగ్రెస్ ప్రభుత్వం అందించి చూపించిందని సత్య నారాయణ అన్నారు.

అధే విధంగా గడిచిన 20 నెలల కాలంలో దేవాదుల నుండి మండలంలో ఒక్క చెరువు, కుంట నింపలేదని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రకటనలు శుద్ధ అబద్ధమని దీనిపై క్షేత్రస్థాయిలో తాము నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని దమ్ముంటే బీఆర్ఎస్ నేతలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు స్థానిక ఎమ్మెల్యే నాగరాజుకు ఉన్న అవగాహన పట్ల వ్యాఖ్యలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. 3 దశాబ్దాలకు పైగా నిత్యం ప్రజలతో కలిసి ఉన్న ఆయనకు ప్రజలకు ఎప్పుడు ఏం కావాలో అవగాహన ఉందని ప్రజలు విశ్వసించే తమ నాయకుడిగా ఎన్నుకున్నారని ఈ విషయాన్ని మరిచిపోయి ప్రజల తీర్పును తప్పుబడుతున్న బీఆర్ఎస్ నేతలకు స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని ఎద్దు సత్యనారాయణ అన్నారు.పక్క నియోజకవర్గం పాలకుర్తిలో ఘోర ఓటమి మూటగట్టుకుని అక్కడ తన ఉనికి కోల్పోయి ఏం చేయాలో దిక్కు తోచక ఎస్సీ నియోజకవర్గంలో కుటిల రాజకీయాలు చేయాలని చూస్తు దళిత ఎమ్మెల్యే పై గల్లీ నేతలతో వ్యాఖ్యలు చేయిస్తున్న దయాకర్ రావు కుటిల రాజకీయాలు ఇక్కడ సాగవని ఎద్దు సత్యనారాయణ హెచ్చిరించారు. దయాకర్ రావుకు ఏ మాత్రం దళితులపై గౌరవం ఉన్నా ముంద నియోజకవర్గానికి దళితుడిని నియోజకవర్గ ఇంచార్జీగా భాద్యతలు ఇవ్వాలని ఆన్నారు. దయాకర్ రావు కుటిల రాజకీయాలను బీఆర్ఎస్‌లో దళిత నేతలు గమనించాలని ఆన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్లో తమ ఉనికి నిరూపించు కోవాలంటే వాస్తవాల దిశగా ప్రకటనలు చేస్తే మంచిదని లేదంటే వారికి రాజకీయంగా శాశ్వత సమాధి కట్టడానికి ప్రజలు ఏ మాత్రం వెనకడుగు వేయరన్న ఈ విషయాన్ని మరింత ప్రజల్లో కి తీసుకెళ్లడానికి ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోశాల వెంకన్న గౌడ్, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం, కీమా నాయక్, ఆకుల పెల్లి చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

# చలంచర్లలో ఇంటింటి ప్రచారం!

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనానుభవంతోనే రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతోందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారని వివరించారు. కావలి నియోజకవర్గంలోని మండలం లో చలంచర్ల పంచాయతీలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డితో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూచలంచర్ల పంచాయతీలో రూ.6 కోట్ల నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల అమలుపై ప్రజలను అడిగి వారి అభిప్రాయాలు సేకరించారు. సీఎం చంద్రబాబు పాలన బాగుందా అని తెలుసుకున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కృష్ణారెడ్డివారి సమాధానాలపై హర్షం వ్యక్తం చేశారు. ఇంకా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు.

ఇంటింటికి తెలుగుదేశం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబు గారికే దక్కుతుందన్నారు. ఈ ఏడాది కాలంలో 20 సార్లు ఢిల్లీ వచ్చిన సీఎం ఒక్క క్షణం కూడా తీరిక లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. నిత్యం కేంద్ర మంత్రులను కలుస్తూ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులను సాధిస్తుంటారని పేర్కొన్నారు. ఇంతలా కష్టపడి పనిచేసే సీఎం చంద్రబాబు పాలనలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు.

కావలి అభివృద్ధికి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఎంతో కష్టపడుతున్నారని, దాదాపు రూ.6 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కావలి నియోజకవర్గం తన సొంత ప్రాంతమని, ఈ ప్రాంత అభివృద్ధికి తప్పకుండా కట్టుబడి ఉన్నామన్నారు. బిపిసిఎల్, దగదర్తి ఎయిర్‌పోర్ట్ వంటి ప్రాజెక్టులతో కావలిలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వివరించారు. ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ప్రజలకు పేరు పెట్టి పిలవడం అమితానందాన్ని ఇస్తోందన్నారు. 2018లో చలంచర్ల గ్రామంలో విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ పెట్టామని, నాటి నుంచి నేటి వరకు నిరంతరాయంగా పనిచేస్తోందన్నారు. గ్రామంలో ప్రజల ఆప్యాయతానురాగాలు మర్చిపోలేమని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాదాపు 200 వాటర్ ప్లాంట్లను స్థాపించామని పేర్కొన్నారు. కావలి అభివృద్ధి గురించి ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో చర్చించానని, కచ్చితంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దుతామన్నారు.

ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూకావలి నియోజకవర్గంలో చలంచర్ల గ్రామం తనను అక్కున చేర్చుకుందని, అందుకే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టామన్నారు. ఇంకా అనేక పనులు పూర్తి చేయాల్సి ఉందని చెప్పారు. చలంచర్ల రోడ్డు నిర్మాణం పూర్తయిందని, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీరు ఇస్తున్నామన్నారు. సిరిపురంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తో కలిసి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఎంపీ వేమిరెడ్డి కి పబ్లిసిటీ అంటే నచ్చదని, విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తూ అందరిని ఆదుకుంటారన్నారు. 2018లో ఈ గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తాగునీరు అందించారని గుర్తు చేశారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ల వెంకటరావు, రాం ప్రసాద్, ఛాగంటి వెంకటేశ్వర్లు, గుర్రం సునీల్, బూత్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నగల దుకాణానికి కన్నం

సూర్యాపేట జిల్లా కేంద్రం ఎంజీ రోడ్ శ్రీసాయి సంతోషి నగల దుకాణలో భారీ చోరీ జరిగింది. దుకాణం వెనుక వైపు కన్నం వేసి లోపలికి ప్రవేశించిన దొంగలు 18 కిలోల బంగారు ఆభరణాలు, 40 తులాల బంగారు బిస్కెట్లు, రూ.19.50 లక్షల నగదు అపహరించారు. ఘటన జరిగిన విధానాన్ని బట్టి దుకాణం లోపల పరిస్థితులపై పూర్తిగా అవగాహన ఉన్నవారే దొంగతనానికి పాల్పడి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. యజమాని తెడ్ల కిశోర్, పోలీసుల వివరాల ప్రకారం.. నగల దుకాణాన్ని శనివారం రాత్రి మూసివేశారు. ఆ సమయంలో షాపులోని బంగారు ఆభరణాలు, బంగారు బిస్కెట్లను దుకాణం వెనుకభాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలోని బీరువాలో యజమాని భద్రపరిచారు. ఇంకొన్ని బంగారు, వెండి ఆభరణాలను దుకాణంలోని షోకేసుల్లో అలాగే ఉంచారు. ఆదివారం షాపు తెరవలేదు. సోమవారం ఉదయం షాపు తెరిచిన యజమాని కిషోర్ బంగారు ఆభరణాలు భద్రపరిచిన గదిలోకి వెళ్లి అక్కడి పరిస్థితులను చూసి షాక్ అయ్యారు. గదికి ఏర్పాటుచేసిన ఇనుప షట్టర్, బంగారు ఆభరణాలు భద్రపరిచిన బీరువా గ్యాస్ కట్టర్‌తో కత్తిరించి ఉంది. బీరువాలో భద్రపరిచిన ఆభరణాలు, బంగారు బిస్కెట్లు, నగదు కనిపించలేదు. దుకాణం లోపలి భాగంలోని మరుగుదొడ్డి గోడకు రంధ్రం కనిపించింది.

## ఇబ్రహీంపట్నం ది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా 'కోయ నెహ్రూ' బాధ్యతల స్వీకరణ..

### ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్..



**నమస్తే హైదరాబాద్ :** ఇబ్రహీంపట్నం ఫెర్రీ రోడ్డు లోని 'ది ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం' చైర్మన్ గా కోయ నెహ్రూ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పాల్గొని చైర్మన్ కోయ నెహ్రూ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఖాతాదారులకు రైతులకు మెరుగైన సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరిగిన కరెంటు స్థంభం సకాలంలో స్పందించిన ఏఈ రామకృష్ణ :



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళే రహదారిలో మీసేవ పరిధిలో కరెంటు స్తంభం ఒకటి ప్రమాదవశాత్తు విరిగిపోయింది విషయం తెలుసుకున్న పెదకూరపాడు మండల విద్యుత్ ఏఈ రామకృష్ణ వెంటనే సిబ్బందితో చర్యలు చేపట్టి సకాలంలో స్పందించి ఒకపక్క వర్షం పనులకు ఆటంకం కలిగిస్తున్న నిబద్ధతతో విద్యుత్ సిబ్బంది ఏఈ ఆదేశానుసారం విరిగిపోయిన స్తంభాన్ని పక్కకు తీసి కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేశారు ఏఈ పనితీరుపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## జాతీయస్థాయి ఆర్మీ అటాచ్మెంట్ క్యాంపుకు శ్రీ వివేకఎంపిక

**నమస్తే హైదరాబాద్ :** ,శ్రీ వివేక డిగ్రీ కళాశాల 34 (ఏ) బెటాలియన్ 187(బి) కాయ్ ఎన్డీఏ విభాగమునకు చెందిన ముగ్గురు ఎన్ సి సి క్యాడేట్స్ జి.థామస్ , కె అఖిల్, కె వేణుగోపాల్ లు జాతీయస్థాయిలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేదీ వరకు సికింద్రాబాద్ లో నిర్వహించే ఆర్మీ క్యాంపునకు ఎంపికయ్యారు.ఈ శిబిరం భారత సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించబడుతుండగా దేశవ్యాప్తంగా ఎంపికైన ఎన్ సి సి క్యాడేట్స్ ఇందులో భాగస్వామ్యం అవుతారు. ఈ శిక్షణ శిబిరంలో ఫిజికల్ ఫిట్నెస్,డ్రిల్ తదితర అంశాలపై క్యాడేట్ కు శిక్షణ ఇస్తారు. ఇది వారు డిఫెన్స్ లో చేరే దిశగా కీలక అనుభవంగా నిలుస్తుంది. ఈ సందర్భంగా.. ఎంపికైన విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్బూరివెంకటేశ్వర్లు,డి.శ్రీనివాసరావు, ఎన్ సి సి సిటిఓవేణు గోపాలరెడ్డి,తదితర సిబ్బంది పాల్గొన్నారు.









## హంతకుడికన్నా ఆర్థికనేరగాడితోనే ప్రమాదం

**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, జూలై 21మద్యం కుంభకోణంలో జగన్ దోచుకున్న రూ.3,500 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేయాలని టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ఓ ప్రకటనలో కోరారు. హత్య చేసిన వ్యక్తి కంటే ఆర్థిక నేరస్థుడు చాలా ప్రమాదకరమని, ఇదే విషయాన్ని సుప్రీం కోర్టు కూడా చెప్పిందన్నారు. మద్యం కుంభకోణంలో మిథున్‌రెడ్డిది మాస్టర్ మైండ్ అయితే, ప్రధాన లబ్ధిదారుడు జగనే అన్నారు. మద్యం కేసును కక్షపూరిత కేసని వైసీపీ నేతలు చెప్పటం నేరం నుంచి తప్పించుకునేందుకే నిందితులు ఆడే మైండ్ గేమ్‌గా యనమల అభివర్ణించారు. జగన్, అతని అనుచరులు అవినీతితో కోటీశ్వరులైతే... రాష్ట్రం అప్పుల పాలైందని అన్నారు.

## మారూటే సపరేట్ న్న అధికారులు..

### ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమానికి దుమ్ము కొడుతున్న అధికారులు





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా విజ్ఞప్తులపరిష్కార వేదిక కార్యక్రమం ఆటకెక్కింది. కొందరు అధికారులు అలా వచ్చి సంతకాలను చేసి కొద్దిసేపు ఉండి వెళ్ళిపోతున్నారు. మరికొందరు అధికారులు కార్యక్రమాని ఎప్పుడో మరిచిపోయారు. దాదాపు మొత్తం 20 శాఖల అధికారులు ఉండగా, పదిశాఖల అధికారులు రావడం గగనమైంది. సోమవారం ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. గైర్హా హాజరవుతున్న శాఖల అధికారుల గురించి తహశీ సిల్దార్ లేఖలను పంపించాలి. ఇలా జరిగితే అధికారులు చిత్త శుద్ధితో కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉంటుంది. ఇన్చార్జి తహశీల్దా ర్ హుస్సేన్ ను వివరణ కోరగా అధికారులు కొద్దిసేపు ఉండి వెళ్తున్న మాట వాస్తమే అన్నారు.

## చిలుకూరులో దొడ్డ నారాయణరావు సంతాప సభలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు పెద్దలు స్వర్గీయ శ్రీ దొడ్డ నారాయణరావు గారి శిలాఫలకం వద్ద పుష్పాలు ఉంచి నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తథానంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సీనియర్ సిపిఐ నాయకుడు దొడ్డ నారాయణరావు గారి జీవిత ఆశయాలను నేటి యువకులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నారాయణ రావు పేద ప్రజలకు ఈ చిన్న ఇబ్బంది వచ్చినా అండగా నిలబడి వారి వెంట నడిచారని అటువంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. అదేవిధంగా నారాయణరావు ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే పేరు తెచ్చుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, రాజకీయ ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు యువకులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సంతాప సభను విజయవంతం చేసినారు.



## తాసిల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందించిన రైతులు

**నమస్తే హైదరాబాద్ :** రైతులు పక్షాన ప్రభుత్వమే భీమా చెల్లించాలని పెదకూరపాడు రైతులు శేషారావు, ఎం మస్తాన్రావు,అలీ కోరారు. సోమవారం పెదకూరపాడు తహసిల్దార్ ధనలక్ష్మికి వినతి పత్రం అందించారు. మిరప, పత్తి, కంది, శనగ, మొక్కజొన్న, పసుపు ఇతర ఆహార పంటలకు కూడా భీమాను ప్రభుత్వమే చెల్లించాలని రైతులు ఎమ్మార్వోని కోరారు నష్టపరిహారం లెక్కించేటప్పుడు గ్రామం యూనిట్ గా తీసుకోవాలని కోరారు. మిరప,పసుపు ఇతర కూరగాయపంటలు వేసే రైతులులను వర్షాలు వల్ల నష్టపోతే ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్యామల, మైనార్టీ నాయకులు ఆఫీసలి పి శ్రీనివాసరావు, జి శీను, హరిబాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్స్ పనితీరుపై ఒంగోలు ఎంపీమాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్న -



**నమస్తే హైదరాబాద్ :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు, పనిచేయుచున్న ఉద్యోగులు, నిర్మాణంలోని వైద్యశాలలు, నిధులు, సిబ్బంది, రోగులు స్థాయి పెంపుతో నవీకరణ గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు – కేంద్ర కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి, సుశ్రీ శోభ కరండ్లాజే సమాదానమిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో కాకినాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, తిరుపతి విజయవాడ పట్టణాలలో ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు పనిచేయుచున్నాయని, గుంటూరు, కర్నూలు, శ్రీకాకుళం శ్రీ సిటీ నెల్లూరు పట్టణాలలో వైద్యశాలకు స్థలాల కేటాయింపు దశలో వున్నాయని, నిర్మాణ పనులు అప్పగించబడినవని అన్నారు. విజయనగరం, విశాఖపట్నం అత్యుతాపురం పట్టణాలలో నిర్మాణాలు వివిధ దశలలో వున్నాయని తెలిపారు. ఈ వైద్యశాలలో లబ్దిదారులకు సరిపడా అన్ని సదుపాయాలు వైద్య సేవలు అందించుటకు నిధులు రాష్ట్రాలకు విడుదల చేయబడుచున్నవని చెప్పారు. గత ఐదు సంవత్సరాలలో కేంద్రం రాష్ట్రాల వాటా కింద్ర 973 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు.కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమహేంద్రవరం విజయవాడ పట్టణాలలోని వైద్యశాలలకు సంబంధించి 800 పోస్టులు మంజూరు కాగా, 273 బర్తీ అయ్యాయని మరియు 527 ఖాళీగా వున్నాయని తెలిపారు.రాష్ట్రంలోని ఇ.ఎస్.ఐ. వైద్యశాలలలోని అన్ని పరికరాల పనితీరుపై ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ నియమించిన నిపుణుల కమిటీ అందించిన శిఫార్సులపై పంపిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఆమోదించినదని కేంద్ర ఆయన తెలియజేశారు.

## చీరాలలో ఘనంగా వైశ్య విద్యార్థుల అవోపా చదువుల పండుగ

### అధిక సంఖ్యలో పాల్గొన్న ప్రతిభ గల ఆర్య వైశ్య విద్యార్థులు, మహిళలు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని చీరాల పట్టణంలో ఆర్య వైశ్య మెరిట్ విద్యార్థులకు ఇచ్చిన పారితోషికాలకు సంబందించి అవోపా నిర్వహించిన ఈ చదువుల పండుగలో 109 మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారాలు, అలాగే 80 మంది విద్యార్థులకు వడ్డీలేని విద్యా రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతిలో 588 మార్కులతో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన మార్కాపురం పట్టణంలో గల శ్రీ వివేకానంద విద్యా పీఠం విద్యార్థిని, కమలా బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్. మురళీ కృష్ణ కుమార్తె ఎల్. వెంకట భవ్యశ్రీకి 5000 పారితోషికం, ప్రశంసాపత్రాన్ని అందజేసి, విద్యార్థిని తండ్రి డాక్టర్ ఎల్. మురళీ కృష్ణకు చీరాల అవొపా నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. స్థానిక కిరాణా మర్చంట్ అసోషియేషన్ హాలు లో ఈ కార్యక్రమం ఘనంగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా 64 మంది విద్యార్థులకు ఉచిత చేయూత పురస్కారాలు అందించారు. ఇంకా 40 మందికి వడ్డీలేని ఉపాధి రుణాలు. కూడా అంద జేశారు.వీటితో పాటు వడ్డీలేని రుణంగా ఐదుగురు విద్యార్థులకు ల్యాప్టాప్ కంప్యూటర్లు ఆర్య వైశ్య కుటుంబ సభ్యుల హర్ష ద్వానాలు, కేరింతల మధ్య అంగరంగ వైభవంగా అందించారు. మొత్తం 250 మంది ఆర్యవైశ్య విద్యార్థులకు దాదాపు 25 లక్షలవిలువైన సహాయం అందించిన నిర్వహకులు కన్నుల పండుగగా కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు కృషి చేసిన ఆర్య వైశ్య యువకులకు,దాతలందరికీ హృదయ పూర్వక నమస్సుమాంజలులు ఘనంగా తెలిపారు.ఇంత పెద్ద కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులను ఆశీర్వదించి, అవోపా ఆతిథ్యం స్వీకరించిన ముఖ్య అతిథి,చీరాల ఎమ్మెల్యే ఎం ఎం కొండయ్యకు కార్యక్రమం నిర్వాహకులు వలివేటి మురళీకృష్ణ, పోలిశెట్టి శ్యామ సుందర రావు, పేర్ల వెంకట రామయ్య తదితరులు కృతజ్ఞతలు తెలిపారు. అత్యంత వైభవంగా జరిగిన చీరాల అవొపా కార్యక్రమానికి గౌరవ అతిదులుగా కొత్తమాసు శివ రంగనాయకులు, మువ్వల వెంకట రమణారావు, బోలిశెట్టి మురళీ కృష్ణ, బోలిశెట్టి రమేష్ కుమార్, పోలిశెట్టి ప్రేమ్ కుమార్, ఆర్య వైశ్య సేవాదల్ మహిళా విభాగం తరుపున అవొపా మహిళా విభాగం నేతలు గెల్లి సుకన్య,సూరం పల్లి తేజస్వి, మద్దు సువర్ణ తదితరులు పాల్గొన్నారు. ప్రతిభ కనపరచిన ఆర్య వైశ్య విద్యార్థులను ఒక చోటుకి చేర్చి, రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన ఈ అవొపా కార్యక్రమ నిర్వాహకులను ఎమ్మెల్యే మాలకొండయ్య హృదయ పూర్వకంగా అభినందించారు.

## టూప్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రారంభం

**నమస్తే హైదరాబాద్ :** రోగులకు మెరుగైన వైద్యం అందించి వారి మన్ననలు పొందాలని స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని డిఎంహెచ్ఓ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మల్టీస్పెషల్టి ఆసుపత్రిని ఆదివారం ఆయన జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ హాఫీస్ ఖాన్, ముస్లిం మత పెద్ద మౌలానా,ఏసానోద్దీన్,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నిర్వాహకులు డాక్టర్ ముదాబ్బిర్ లతో కలిసి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సౌకర్యాలు కల్పించాలని పేర్కొన్నారు డాక్టర్ ముదాబ్బిర్ మాట్లాడుతూ హాస్పిటల్ ప్రత్యేకతలు పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్ మొదలగు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం గౌరవ అధ్యక్షులు, హనుమంతరావు, డాక్టర్ ఏ ఏ ఖాన్, సదాత్ లి, జునేద్ హస్మి, తదితరులు పాల్గొన్నారు.



# సినిమా



# మనల్నెవడ్రా ఆపేది..!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం పవన్ అభిమానులంతా వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. హరిహరవీరమల్లు సినిమాలో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు మొదట క్రిష్ దర్శకత్వం వహించారు. ఆ తర్వాత ఈ సినిమా నుంచి క్రిష్ తప్పుకోవడంతో జ్యోతికృష్ణ దర్శకత్వ బాధత్యలు తీసుకున్నారు. కొన్ని నెలలుగా షూటింగ్ వేగంగా జరుపుకున్న ఈ సినిమా ఇప్పుడు అడియన్స్ ముందుకు రాబోతుంది. జూలై 24న ఈ మూవీని పాన్ ఇండియా లెవల్లో విడుదల చేయనున్నారు.తాజాగా హరిహరవీరమల్లు ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్ లో శిల్పకళావేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "తెలంగాణలో సభకి పర్మిషన్ ఇచ్చిన సీఎంకి ధన్యవాదాలు. పాలిటిక్స్ లో మంచి స్నేహితుడిని సంపాదించుకున్నా%ొ% ఆయనే ఈశ్వర్" అన్నారు. అలాగే మనల్నెవడ్రా ఆపేది.. అన్న మాటకు అర్థం చెప్పారు పవన్. ఆయన మాట్లాడుతూ.. పవన్ ఎప్పుడూ రికార్డుల కోసం ఆశించలేదు, యాక్టర్ కావాలని ఎప్పుడూ కోరుకోలేదు. సగటు మనిషిగా బతుకుదామనే ఆలోచనే నాది. నా గుండెల్లో అభిమానులు తప్ప ఎవరూ లేరు. ఆయుధాలు.. గూండాలు నాదగ్గర లేవు. వయసు పెరిగింది కానీ, గుండెల్లో చావ ఇంకా చావలేదు అన్నారు పవన్.అలాగే " డబ్బుకి ఎప్పుడూ ప్రాముఖ్యత ఇవ్వలేదు.. బంధాలకే ప్రాముఖ్యతనిచ్చాను. నా గుండె నుంచి మీ గుండెకి.. రెండు గుండెల దూరం అంతే. చాలా కష్టాల్లో హరిహరవీరమల్లు చేశా.. పేరున్నా, ప్రధానమంత్రి తెలిసినా డబ్బులు రావు. సినిమాతో అభిమానులను రంజింపజేయాలని చేశా. నేను కింద నుంచి వచ్చినవాడిని.. పెద్ద పెద్ద దర్శకులు లేరు. రీమేక్ చేస్తే డబ్బులు వస్తాయని అందరూ అనుకున్నారు. నేను చేసిన పాపమల్లా ఒక ఫ్లాప్ ఇవ్వడం. దాని తర్వాత ఇండస్ట్రీ లో గ్రిప్ రాలేదు. ఆ టైమ్‌లో నన్ను వెతుక్కుంటూ వచ్చింది త్రివిక్రమ్. నా మిత్రుడు%ొ% ఆత్మబంధువు అతను. కొత్త కథలు తీస్తే.. నా భార్యను, పిల్లలను ఎవరు పోషిస్తారు? నా పార్టీని ఎవరు నడుపుతారు? నాకు దేశం పిచ్చి.. సమాజ బాధ్యత పిచ్చి,.. నేనంటే ఫ్యాన్స్ కి పిచ్చి. వ్యక్తిగత కారణాల వల్ల క్రిష్ ఈ సినిమా నుంచి వెళ్లిపోవాల్సి వచ్చింది అని అన్నారు. ఈ సినిమాకు అంత ఆత్మవిశ్వాసంతో ఉండటానికి కారణం కీరవాణి. హరిహరవీరమల్లు బలానికి కారణం కీరవాణి. ఆయన అంకితభావం వల్లే ఇదంతా జరిగింది అన్నారు. అలాగే జ్యోతికృష్ణ ఖుషీ టైమ్ నుంచి తెలుసు. సినిమాను బాగా హ్యాండిల్ చేశారు. రోజుకి రెండు గంటలే కేటాయిస్తానని చెప్పా.. ఏడు నుంచి తొమ్మిది వరకు%ొ% ఇచ్చా. వారానికి ఐదు రోజులు ఇచ్చా అన్నారు పవన్. ఇక నిధి అగర్వాల్‌ని చూసి సిగ్గు తెచ్చుకుని ప్రమోషన్లకు వచ్చా. ఈ సినిమాకు హీరో నేనే.. అందుకే మీడియా ఇంటరాక్షన్ చేశా.. రేపూ, ఎల్లుండి కూడా మీడియా ఇంటరాక్షన్ చేస్తా. ప్రభుత్వం మనది వచ్చింది.. మన సినిమా రిలీజ్ అవుతుంది. భీమ్లానాయక్‌ని పంతం కోసం చూశారు. హరిహరవీరమల్లు నాకు చాలా ఇష్టమైన సబ్జెక్ట్ అన్నారు పవన్ . అదేవిధంగా భారత్ ఎవరినీ ఆక్రమించలేదు. ఈ దేశాన్ని అందరూ ఆక్రమించుకున్నారు. మొఘల్ తాలూకు అరాచకాన్ని ఎప్పుడూ చెప్పలేదు. ఛత్రపతి శివాజీలాంటి కథను చెప్పాలనిపించింది. హరిహరవీరమల్లు కల్పిత పాత్ర. సగటు మనిషి ఏం చేసి ఉండొచ్చన్నదే కథ. కోహినూర్‌ని దృష్టిలో పెట్టుకుని క్రిష్‌గారు కథ చెప్పినప్పుడు నచ్చింది. ఈ సినిమా చేసినప్పుడు చాలా నలిగాం. ఎన్ని రికార్డులు చేస్తుందో చెప్పలేను. బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాను. డ్యాన్సులు కూడా చేశాను.. కాలు కదిల్చాను.





## 150కి పైగా వ్యాధుల్ని నయం చేసే కరక్కాయ.. కలలో కూడా ఊహించని లాభాలు.!

కరక్కాయను ఆయుర్వేదంలో విరివిగా ఉపయోగిస్తారు. ఎన్నోఔషధ గుణగణాలు కలిగిన కరక్కాయలో చలవ చేసే గుణం ఉంది. ఇది పైత్యాన్ని హరిస్తుంది. దగ్గుతో బాధపడేవారు చిన్న కరక్కాయ ముక్కను బుగ్గన ఉంచుకుంటే ఉపశమనం కలుగుతుంది. కరక్కాయ దీర్ఘకాలిక దగ్గుకు మంచి పరిష్కారం. చిన్న పిల్లలకు కూడా కరక్కాయ పొడి పాలలో కలిపి తినిపించవచ్చు. దీంతో జలుబు, దగ్గు తగ్గిపోతుంది. కరక్కాయ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు కూడా ఇది తోడ్పడుతుంది. త్వరగా ఆహారం జీర్ణం అవుతుంది.అంతేకాదు ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ కరక్కాయను తీసుకుంటే చర్మ సంబంధిత సమస్యలు తగ్గిస్తుంది. ప్రధానంగా దురదలు, ఎగ్జిమా వ్యాధి కూడా ఇది మంచి రెమిడీ. కరక్కాయతో చర్మ సౌందర్యాన్ని కూడా పెంచుకోవచ్చు. అంతేకాదు కరక్కాయ పొడిని ముఖానికి అప్లై చేస్తే కూడా మొటిమలు మాయం అవుతాయి. ముఖం కాంతివంతంగా మారిపోతుంది. కరక్కాయ ముక్కలను నీళ్లలో నానపెట్టి, ఆ నీటిని తాగితే గుండెకు బలం. వాంతులవుతున్నప్పుడు కరక్కాయ పొడిని మంచినీళ్లలో కలిపి తీసుకుంటే తగ్గుతాయి.

కరక్కాయలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషాలను బయటకు పంపించేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతదావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పిపన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు.



## ఈ పండు తింటే అరగంటలో కడుపు క్లీన్..

పీచ్ పండు.. దీనినే స్టోన్ ఫ్రూట్, పర్షియన్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. పసుపు, తెలుపు రంగులో ఉండే ఈ పండుతో పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని జ్యూస్ రూపంలో నేరుగా కూడా తింటారు. పీచ్ పండులో విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పీచ్‌లో ఫైబర్ కంటెంట్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల అధిక తినాల్సిన కోరిక రాదు. అయితే ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.. అంతేకాదు డయేరియా, మలబద్ధక సమస్యలను దరిచేరకుండా చేస్తుంది.. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది.బరువు తగ్గాలనుకునే వారికి పిచ్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు నిపుణులు. పిచ్ పండులో కేలరీలు తక్కువగా ఉండటం కారణంగా బరువు నియంత్రణలో ఉంచుకొవచ్చు అంటున్నారు నిపుణులు. పోషకాలు పుష్కలంగా ఉంది, ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండు కంటి ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పిచ్ పండులో విటమిన్ ఏ తో పాటు బీటా కెరోటీన్ కూడా పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన కంటి చూపును మెరుగుపరిచి ఇది క్యాటరాక్ట్ సమస్యలు రాకుండా నివారిస్తుంది.

పీచ్ పండు క్యాన్సర్ కణాలు అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. ఈ పండు రక్తపోటును, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది.

## ఆ చెత్త ప్లేయర్‌ను తీసిపారేయండి.. నెం 3లో ఆయన బెస్ట్..: మాజీ ప్లేయర్



భారత్-ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భారత జట్టు ప్రదర్శనపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మూడో టెస్టులో కరుణ్ నాయర్ ప్రదర్శనపై పలువురు మాజీ క్రికెటర్లు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో, మాజీ భారత వికెట్ కీపర్ బ్యాటర్ దీప్ దాస్‌గుప్తా, కరుణ్ నాయర్ నెం. 3 స్థానంలో ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అతని స్థానంలో మరొక యువ ఆటగాడిని సూచించారు.

దాస్‌గుప్తా మాట్లాడుతూ, "ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకరి కంటే ఎక్కువ మార్పులు ఉండకూడదని అనుకుంటే, కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్ ఉండాలి. ఎందుకంటే కరుణ్ నాయర్ పరుగులు చేయలేదు. అతను మంచి ఆరంభాలు పొందుతున్నప్పటికీ, వాటిని పెద్ద స్కోర్లుగా మార్చలేకపోతున్నాడు. అంతేకాకుండా, క్రీజులో అతను అంత సౌకర్యవంతంగా కూడా కనిపించడం లేదు" అని వ్యాఖ్యానించారు.

జియో హాట్‌స్టార్‌తో మాట్లాడిన దాస్‌గుప్తా, సాయి సుదర్శన్‌ను జట్టులోకి తీసుకోవడం వెనుక ఉన్న తర్కాన్ని కూడా వివరించారు. "రెండవది, సాయి సుదర్శన్ ఒక యువ ఆటగాడు. ఈ ఇంగ్లాండ్ సిరీస్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే, యువ ఆటగాడిపై పెట్టుబడి పెట్టడం మంచిది. కరుణ్ నాయర్ రెండు టెస్ట్ మ్యాచ్‌లలో ఆరంభాలు సాధించినప్పటికీ, అంత నమ్మకంగా కనిపించడం లేదు. కాబట్టి మీరు భవిష్యత్తు కోసం జట్టును నిర్మించాలనుకుంటే, సాయి సుదర్శన్ లాంటి ఆటగాడిపై పెట్టుబడి పెట్టడం మంచిది. ఎందుకంటే ఆ తర్వాత మళ్లీ ఇంగ్లాండ్‌కు ఎప్పుడు వస్తారో తెలియదు. కాబట్టి రెండు టెస్టులు మిగిలి ఉండగా, సాయి సుదర్శన్‌పై పెట్టుబడి పెట్టండి" అని ఆయన అన్నారు.కరుణ్ నాయర్ ఎనిమిదేళ్ల తర్వాత టెస్ట్ జట్టులోకి తిరిగి వచ్చాడు. కానీ ప్రస్తుత సిరీస్‌లో అతను ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. ఆరు ఇన్నింగ్స్‌లలో 131 పరుగులు మాత్రమే చేసి, సగటు 21.83గా ఉంది. నెం. 3 బ్యాటర్‌గా అతని నుంచి ఆశించిన స్థిరత్వం, పెద్ద స్కోర్లు రాలేదని దాస్‌గుప్తా అభిప్రాయపడ్డారు.

సాయి సుదర్శన్ విషయానికొస్తే, అతను మొదటి టెస్ట్‌లో ఆడాడు. మొదటి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయినప్పటికీ, రెండవ ఇన్నింగ్స్‌లో 30 పరుగులు చేసి కొంత నమ్మకం కలిగించాడు. అయితే, ఆ తర్వాత అతన్ని జట్టు నుంచి తొలగించారు. యువతకు అవకాశం ఇవ్వాలనే వాదన బలంగా ఉన్న నేపథ్యంలో, రాబోయే నాలుగో టెస్టులో టీమ్ మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

ఈ మాజీ ఆటగాడి సూచన ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కరుణ్ నాయర్‌కు మరో అవకాశం ఇస్తారా లేక సాయి సుదర్శన్‌కు అవకాశం కల్పిస్తారా అనేది ఆసక్తికరంగా మారింది.

# కోహ్లీ, సచిన్ కాదు..

క్రికెట్ ప్రపంచంలో 'ఎవరు గొప్ప బ్యాటర్' అనే చర్చ ఎప్పుడూ ఉంటుంది. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్ ఎవరు అనే విషయంలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి. భారత దిగ్గజాలు సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీల పేర్లు ఈ చర్చలో తరచుగా వినబడతాయి. అయితే, తాజాగా ఒక ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఈ ఇద్దరినీ కాదని, మరొక ఆటగాడిని "అత్యుత్తమ టెస్ట్ బ్యాటర్" గా అభివర్ణించడం క్రీడా వర్గాల్లో ఆశ్చర్యం కలిగించింది.ఆ ఇంగ్లాండ్ స్టార్ ఎవరో కాదు, హ్యారీ బ్రూక్. ఇటీవల ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని తిరిగి పొందిన సహచర ఆటగాడు జో రూట్‌ను ఉద్దేశించి బ్రూక్ ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో జో రూట్ అద్భుత ప్రదర్శన కనబరిచి, ఇంగ్లాండ్ విజయానికి కీలక పాత్ర పోషించిన నేపథ్యంలో బ్రూక్ ఈ ప్రశంసలు కురిపించాడు. "ప్రతి ఒక్కరూ నంబర్ వన్ కావాలనుకుంటారు కదా? బహుశా జో రూట్ అందరికంటే ఎక్కువగా. అతను ఒక అద్భుతమైన ఆటగాడు. నేను అతని లీగ్‌లో లేను, కాబట్టి అతను ఆ స్థానంలో ఉండటానికి నేను సంతోషిస్తాను. అతను 12-13 సంవత్సరాలుగా ఆడుతున్నాడు. నా అభిప్రాయం ప్రకారం, అతను అన్ని కాలాలలోనూ అత్యుత్తమ టెస్ట్ బ్యాటర్. కాబట్టి ప్రస్తుతానికి నేను అతనికే ఆ గౌరవాన్ని ఇస్తాను," అని హ్యారీ బ్రూక్ ఒక పత్రికా సమావేశంలో పేర్కొన్నాడు.జో రూట్ టెస్ట్ క్రికెట్‌లో గణనీయమైన రికార్డును కలిగి ఉన్నాడు. ముఖ్యంగా ఇటీవలి కాలంలో అతని ఆటతీరు అద్భుతంగా ఉంది. ఐసీసీ టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌కు చేరుకోవడం అతని నిలకడైన ప్రదర్శనకు నిదర్శనం.సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలు భారత క్రికెట్‌లో తిరుగులేని దిగ్గజాలు. సచిన్ అంతర్జాతీయ క్రికెట్‌లో 100 సెంచరీలు సాధించి ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. విరాట్ కోహ్లీ ఆధునిక క్రికెట్‌లో రికార్డుల రారాజుగా వెలుగొందుతున్నాడు. అయితే, టెస్ట్ క్రికెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, హ్యారీ బ్రూక్ జో రూట్‌ను అత్యుత్తమంగా పేర్కొనడం ఆసక్తికరంగా మారింది. ఇది ఆటగాళ్ల వ్యక్తిగత అభిప్రాయాలు, వారు ఏ ఆటగాడితో కలిసి ఆడారు లేదా వారి ప్రదర్శనను దగ్గరగా చూశారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

ఏదేమైనా, ఈ చర్చ క్రికెట్ అభిమానుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతుంది. మరి జో రూట్ తన ప్రదర్శనతో ఈ 'అత్యుత్తమ టెస్ట్ బ్యాటర్' అనే వాదనను ఎంతవరకు నిలబెట్టుకుంటాడో చూడాలి.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..